1898 నుండి ప్రజల్ని గాంచినది
పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
అశక్తులకు - బలముకు
అమోఘమైన సంజీవని

304523
శనివారం
20—7—'74
THE ANDHRA PATRIKA
Regd. No. 1118

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRASA VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక 108
పుటలు : 4
వెల : 18 పైసలు
విమానంద్వారా 25 పైసలు

పటు చీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు

కౌలుదారీ చట్టం సవరణలకు అసెంబ్లీ ఆమోదం: ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 19: ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) కౌలుదారీ సవరణ చట్టానికి, రాష్ట్రపతి రాచపల్లి పేరుకు ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలను శాసనసభ నిన్న ఆమోదించింది.

అప్పటికి రాత్రి 8 గంటలయింది. అసలు యీ సవరణలకు సభ ఆమోదం పొందడానికి ప్రభుత్వానికి అంత మొలభం కాలేదు ఒక దశలో న్యాయసంబంధమైన చిక్కులను ప్రతిపక్ష సభ్యులు ఒకటి లేవదీస్తున్నప్పుడు సభాపతి శ్రీ పి. రంగారెడ్డి అకస్మాత్తుగా సభను 20 నిమిషాలసేపు వాయిదా వేయవలసి కూడా వచ్చింది.

వ్యవసాయ కమతాల బదలాయింపు నిషేధం చట్టానికి లోబడి ఈ కౌలుదారి చట్టం అమలు జరుగుతుందని ముఖ్యమంత్రి తరపున విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు సభవారికి హామీఇచ్చారు. కాని స్పష్టంగా ఆమేరకు సవరణను ప్రతిపాదించవలసిందని విరసనగా సి. పి. ఐ — ఎం. సభ్యుడు శ్రీ వోంకార్, సి. పి. ఐ. సభ్యుడు, అడ్వొకేట్ జనరల్ ద్వారా యీ విషయాన్ని సభకు స్పష్టం చేయడానికి అంగీకరించవలసిందని విరసనగా శ్రీ సి. వి. కె. రావు (ఇ) సభనుంచి వాకౌట్ చేశారు.

ఈ సవరణలను చర్చించడానికి శాసనసభ మధ్యాహ్నం 4 గంటలకు సమావేశమైంది. సవరణలపై చర్చ, మంత్రి సమాధానం 6—40 గంటలకు పూర్తి అయ్యాయి. కాని మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యులు పలువురు వివరాలు కోరారు.

బిల్లుపై జరిగిన చర్చకు మంత్రి శ్రీ కృష్ణారావు సమాధానమిస్తూ కౌలుదారులకు రక్షణ కల్పించడమే యీ సవరణల లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి చట్టాన్ని అమలు పరచాలన్న పట్టుదలతో ప్రభుత్వం వున్నదని, పార్లమెంటు వచ్చే సమావేశంలో యీ చట్టాన్ని రాజ్యాంగం 9 వ షెడ్యూల్‌లో చేర్చగలదని విశ్వసిస్తున్నామని అన్నారు.

ఈ చట్టం అమలులోకి రావటంతో అనేక సమస్యలు పరిష్కారం కాగలవనీ, కొందరు సభ్యులు ఆరోపించినట్లు యీ సవరణల ఉద్దేశము భూస్వాములకు రక్షణ కల్పించడం కాదన్నారు. బినామీ కౌళ్ళు వున్నాయనే భూములలో ఎవరువున్నారో దర్యాప్తులో తెలుస్తుంది కాబట్టి వారికి కూడా రక్షణ కల్పించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని చెప్పారు.

అంతకుముందు చర్చ సందర్భంలో సర్వశ్రీ కె నారాయణ, ఎం. వాగిరెడ్డి, వంకా సత్యనారాయణ అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ, కమతాల గరిష్ఠ పరిమితి చట్టం క్రింద మిగులు భూమిని పేదలకు పంచడం జరుగుతుందనీ, బినామీ విక్రయాలు యిదివరకే జరిగాయనీ, పరిమితులు మించిన భూమి ఆమ్మకం జరగితే ప్రభుత్వం చర్య తీసుకుంటుందనీ చెప్పారు.

బినామీ అమ కాలను యీ కౌలుదారీ చట్టం సవరణలు చట్టబద్ధం చేస్తున్నాయని, కమతాల బదలాయింపు నిషేధ చట్టాన్ని నిష్ప్రయోజనం చేస్తున్నాయని శ్రీయుతులు వంకా సత్యనారాయణ వోంకార్ శ్రీ ఎన్. వెంకటరత్నం ప్రభృతులు అన్నారు

ఇది క్లిష్ట సమస్య కావడంవల్ల సభను వాయిదావేసి, పరిశీలనకు తగు వ్యవధి యివ్వాలని శ్రీ సి. వి. కె. రావు సూచించారు. శ్రీ ఎం వాగిరెడ్డి యీ వాదనను బలపరుస్తూ అడ్వొకేట్ జనరల్ సలహాను కూడా పొందవచ్చునన్నారు. దీనికోసం సభను వాయిదా వేయనక్కరలేదని మంత్రి వాదించారు. 1972 లోగా బదలాయింపుల నిషేధ చట్టం అమలులోకి వచ్చిందనీ, అది యీ చట్టానికికూడా వర్తిస్తుందనీ ఆయన చెప్పారు.

బదలాయింపుల నిషేధం చట్టం ప్రకారం భూములు అమ్మే వీలులేదనీ, కానీ యీ కౌలుదారీ చట్టంలో అమ్మకానికి వీలున్నదనీ, గనుక యీ రెండు రాష్ట్ర చట్టాలకూ సంఘర్షణ వస్తున్నదని, దీనిని నివారించాలని శ్రీ యస్. వెంకటరత్నం కోరారు.

మంత్రి సమాధానం ప్రతిపక్ష సభ్యులకు సంతృప్తి కలిగించలేదు. దానిపై వారు పలు వివరణలు కోరడం, సభ కొంతసేపు వాయిదా పడటం జరిగింది.

7 గంటలకు సమావేశం తిరిగి ప్రారంభం కాగానే శ్రీ సి. వి. కె. రావు పాయింట్ ఆఫ్ ఆర్డరు ప్రతిపాదిస్తూ, 1972 లో రాష్ట్రపతి సందేశం వచ్చిందనీ, ఆతరువాత శాసనసభ సస్పెండ్ అయిందనీ, యిప్పుడు యీ బిల్లు భవిష్యత్ ఏమిటవి ప్రశ్నించారు. సభాపతి శ్రీ రంగారెడ్డి, శాసనసభ సస్పెన్షన్‌లో వున్నప్పుడు బిల్లు మురిగిపోదని చెప్పి, అధ్యయనాన్ని తోసిపేశారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి (సి. పి. ఐ.) ప్రస్తుత సవరణలప్రకారం చట్టంలోని 15 వ సెక్షన్ ముఖ్యమనీ, భూస్వామి తన భూమిని అమ్ముకోవాలి భావిస్తే ఆ విషయాన్ని సాగుచేస్తున్న కౌలుదారుకు నోటీసు ద్వారా తెల్పాలనీ, కౌలుదారు ఆ భూమిని కొనదలచినట్లు తెలిసితే వారికి ఆ భూమిని అమ్మవలసి వుంటుందనీ, అధికవల్ల గరిష్ఠ పరిమితి చట్టంతో నిమిత్తం లేకుండా అమ్మే వీలు దీనివల్ల కలుగుతున్నదనీ అన్నారు. బదలాయింపు నిషేధ చట్టానికి లోబడి యీ చట్టం వర్తించాలని లేదని భూస్వాములు అమ్ముకుంటే ప్రభుత్వం ఏమి చేయగలదని ప్రశ్నించారు. కౌలుదారుకు భూమి కొనే హక్కు యీ చట్టంవల్ల కలుగుతోందని శ్రీ ఎన్. వెంకటరత్నం అన్నారు.

సభాపతి మాట్లాడుతూ బదలాయింపు నిషేధచట్టంలోని 9 వ క్లాజు ప్రకారం భూములు అమ్మే వీలులేదుకదా అన్నారు. శ్రీ వోంకార్ బదలాయింపు నిషేధచట్టం వర్తిస్తుందని ప్రభుత్వం భావిస్తే ఆమేరకు సవరణ తేవాలన్నారు. ఆచట్టంలోని నిషేధం ఈచట్టానికి వర్తించదని శ్రీ ఎన్. వెంకటరత్నం అన్నారు.

మంత్రి శ్రీ కృష్ణారావు బదలాయింపుల నిషేధచట్టం 5 వ క్లాజు ప్రకారం అమ్మకాలకు వీలుగదని, అది యీ చట్టానికి వర్తిస్తుందనీ చెప్పారు. ఈ చట్టం వెంటనే గాక గెజెట్‌లో ప్రకటించిన నాటినుంచి అమలులోకి వస్తుందన్నారు.

20 కోట్ల ఏళ్ళ క్రితం నాటి భూఖండం అవశేషాలు

న్యూయార్క్, జులై 19: బ్రిటిష్, అమెరికన్ శాస్త్రజ్ఞుల బృందమొకటి ఫాక్‌లాండ్ వద్ద ఒక భూఖండం అవశేషాలను కనుగొన్నట్లు నిన్న లుక్కడ ప్రకటించబడింది.

20 కోట్ల సంవత్సరాలక్రితం దక్షిణార్ధగోళం లోని సువిశాల ప్రాంతం ఈ ఖండంగా వుండేదని, తుదకది మునిగిపోయిందని కొలంబియా, బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయాల శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అంటార్కిటిక్ ఆ ఖండంలో భాగాలట.

ఫాక్‌లాండ్ దీవులకు తూర్పుగా 1200 కిలోమీటర్ల దూరంలో మునిగి వున్న ఒక ప్రాంతం స్వరూప స్వభావాలను పరిశీలించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి.

పరిశీలనల సందర్భంగా జరిగిన త్రవ్వకాలలో 60 కోట్ల ఏండ్లనాటి శిలలు బైటపడ్డాయి. సముద్ర గర్భంలో ఇంత పురాతనమైన శిలలు మున్నెన్నడూ కనుగొనబడలేదు.

ఆప్రాంతం మునిగిపోయే ముందు 5 కోట్ల సంవత్సరాల పాటు మెడిటలేనియన్ శీతోష్ణస్థితిలో వెచ్చగా వచ్చగా వుండేదట.

బీహార్ ఉద్యమం వెనుకవున్న శక్తులు: జైప్రకాశ్‌కు కాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 19: బీహారులో తాము చేస్తున్న దేమిటో ఆలోచించుకోవలసిందిగాను, ప్రతిపక్ష శక్తుల, అక్రమ నిర్వాదారుల, పెట్టుబడి దారుల హస్తాలనుంచి బయట పడవలసిందిగాను శ్రీ జయప్రకాశ్ నారాయణకు కాంగ్రెస్ అధ్యక్షుడు డా. శంకర్ దయాల్ శర్మ నేడు విజ్ఞప్తి చేశారు. పీరంతా రాష్ట్రంలో ఆయన ప్రారంభించిన ఉద్యమం ద్వారా తమ స్వప్రయోజనాలను సాధించుకోవాలని చూస్తున్నారని ఆయన చెప్పారు.

నేడిక్కడ ప్రారంభమైన అఖిల భారత కాంగ్రెస్ సంఘం సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ సర్వోదయ నాయకులు తమ ఈ విజ్ఞప్తి గురించి ఆలోచించ గలరని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

ఈ ఉద్యమం వెనుక వున్న శక్తులకు ప్రజాస్వామ్యంలో గాని, లవుకిక వ్యవస్థలో గాని, నమ్మకం లేదని డా: శర్మ అన్నారు. ఈ ఉద్యమానికి జనసంఘ్, ఆర్. ఎస్. ఎస్. పూతాన్ని ఇస్తున్నాయని వీటి దోరణి ఏమిటో అందరికీ తెలిసినదేనని ఆయన అన్నారు.

విజానిజాలు తెలుసుకోకుండా అవినీతి ఆరోపణలు చేయడంద్వారా దేశంలో కలుషిత మైన వాతావరణాన్ని సృష్టించడానికి కొందరు చేస్తున్న ప్రయత్నాలనుచూసి తాము విస్మయ పడుతున్నామని ఆయన అన్నారు.

శ్రీమతి నందినీ శతపథి, ఉప ఎన్నికకు 40 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, ఢిల్లీలో లైసెన్సులను 5 వేల రూపాయలకు అమ్ముతున్నారని, మంత్రులకు రోజుకు కొన్నివేల రూపాయలు ఆదాయం వస్తోందని ఆరోపణలు జరుగుతున్నాయని, బహుశా సర్వోదయ నాయకుని దృష్టిలో పెట్టుకుని డా. శర్మ అన్నారు. ఇట్టి కార్యకలాపాలు సాగించేవారు దేశద్రోహం చేస్తున్నట్లే నన్నారు. కాంగ్రెస్‌వారు గ్రామీణ ప్రజలకు ఈ సమస్యల గురించి తెలియజెప్పాలన్నారు.

అవినీతి నిరోధానికి కాంగ్రెస్ పోరాటాన్ని సాగిస్తూనే వున్నదని, 1972 ఎన్నికలలో దాదాపు 56 మంది రాష్ట్ర మంత్రులకు పార్టీ టిక్కెట్లు నిరాకరించబడినవని డా: శర్మ చెప్పారు. 1974లో కూడా చాలామంది మంత్రులు తిరిగి ఎన్నికకు నిలబడటాన్ని అనుమతించ లేదన్నారు. 1972లో తాము చేసిన అధ్యక్షోపన్యాసంలో అవినీతి నిరోధానికి పోరాటం సాగించ వలసిందిగా పార్టీవారిని కోరామని, పార్టీ వారిపైగల అవినీతి ఆరోపణల గురించి విచారణ జరుపడానికి ఈమధ్యనే ముగ్గురు కేంద్రమంత్రులతో ఒక సంఘాన్ని కూడా నియమించామని చెప్పారు.

1976 ఎన్నికలు ఆశ్చర్యకరంగా లేనందువల్ల మతకలహాలు సృష్టించేవారి విషయంలో జాగ్రత్తగా వుండవలసిందిగా పార్టీ వారిని హెచ్చరించారు.

పార్టీ నియమావళికి ప్రతిపాదించబడిన సవరణల గురించి ప్రస్తావిస్తూ పార్టీలో దొంగతనంగా చొరబడిన స్వార్థపరులను పెట్టుబడిదారులను తొలగించడానికి గాను పార్టీని పునర్నిర్మించడానికి ప్రయత్నం జరుగుతోందని ఆయన చెప్పారు దిగువ స్థాయి సంఘాలు ఉత్సాహంగా పనిచేసేలా చేయాలని, వాటికి తగు ప్రతిపత్తి ప్రాముఖ్యం ఇవ్వాలని, ఆ సంఘాలు కేవలం ఎన్నికల కోసం పాటుపడే యంత్రాంగాలుగా వుండరాదని ఆయన అన్నారు. 1936లో పండిత జవహర్‌లాల్ నెహ్రూ కూడా ఆ మాటే అన్నారని డా: శర్మ చెప్పారు.

ప్రస్తుతపు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి ప్రైవేటు రంగంతో పరియోజన పద్ధతిలోను, నిక్కచ్చిగా వ్యవహరించవలసి వున్నదని డా. శర్మ అన్నారు. ప్రైవేటురంగం లాభార్జనా వాంచను పరిమితం చేసుకోవాలని డా. శర్మ అన్నారు.

అంతకుముందు పతాకావిష్కరణ చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ దేశాన్ని ప్రజాస్వామ్య మార్గం వించి మళ్ళించడానికి కుట్ర జరుగుతోందని డా. శర్మ అన్నారు

రాష్ట్ర శాసన సభలను రద్దుచేయాలన్న ఎం. ఎల్. ఏ. లు రాజీనామా చేయాలన్న కోరికల గురించి ప్రస్తావిస్తూ ఈ ఆందోళనలో యువజనులను దుర్వినియోగించేయడం జరుగుతోందని ఆయన అన్నారు ఈ సవరణలను ఎదుర్కొనవలసిన బాధ్యత ప్రతి కాంగ్రెస్‌వాది మీద వున్నదన్నారు కాంగ్రెస్ ఈ సవాళ్ళను ఎదుర్కొనడంలో విఫలం కాదని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చవలసి వున్నదని ఆయన ఉద్బోధించారు.

కొన్ని బ్రిగేడ్‌లు అక్కడక్కడ పుట్టుకొస్తున్నాయని చెప్పుతూ వీటితో కాంగ్రెసుకు ఏమీ సంబంధం లేదన్నారు సేవాదళం మాత్రమే పార్టీకి సంబంధించిన స్వచ్ఛంద సేవా సంస్థ అన్నారు.

కాంగ్రెస్ ప్రముఖుల మృతికి సంతాపం

అఖిల భారత కాంగ్రెస్ సంఘం నేడు 28మంది కాంగ్రెస్ ప్రముఖుల మృతికి సంతాపాన్ని వెలిబుచ్చింది.

సభ్యులు రెండు నిముషాలు మౌనాన్ని పాటించారు. ఆ తరువాత 1933 కలకత్తా సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీమతి నెల్లి సేన్‌గుప్తా, శ్రీ బర్కతుల్లాఖాన్, పేట్ గోవింద దాస్ ప్రభృతుల మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ తీర్మానాలు ఆమోదించబడినాయి.

కార్యదర్శుల నివేదిక

ఆ తరువాత కాంగ్రెస్ కార్యదర్శులు సభకు తమ నివేదికను సమర్పించారు

ఈ నివేదికలో ప్రజాస్వామ్యబద్ధమైన సమాజంలో పౌరులందరికీ లభించవలసిన ప్రాథమిక హక్కులను అందజేసే వ్యవస్థల పరిధిలోనే సామాజిక పరివర్తనం జరుగవలసి వున్నదని వారు పేర్కొన్నారు.

పరివర్తనం మెల్లగా జరుగుతున్నందువల్ల, నూతన సామాజిక వ్యవస్థ రూపొందాలన్న కోరికవల్ల యువజనుల ప్రాజాస్వామ్య నిరుద్ధమైన మార్గాలను అనుసరిస్తున్నందుకు వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నివేదికపై ప్రధాన కార్యదర్శులు నలుగురు శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీ అజీజ్‌ఇమామ్, శ్రీమతి ఎం చంద్రశేఖర్, శ్రీమతి పూరబీ ముఖర్జీ సంతకాలు చేశారు.

గత సెప్టెంబరులో ఏ. ఐ సి సి సమావేశ మైనప్పటినుంచి వివిధ వర్గాలు, వర్గాలు ప్రజల ఇబ్బందులను ఆసరాగా చేసుకుని కొన్ని రాష్ట్రాలలో దవర్జన్యాన్ని రేకెత్తించడానికి ప్రయత్నించాయని వారు పేర్కొన్నారు. ఆదర్శాలను విడనాడవద్దని యువ జనులకు వీరు విజ్ఞప్తి చేశారు

దేశ ఆర్థికపరిస్థితిని చక్కదిద్దేందుకు కొత్త పన్నులు?

న్యూఢిల్లీ, జులై 19: ద్రవ్యోల్బణ నిరోధానికి ప్రభుత్వం యికపై తీసుకొనవున్న చర్యలను ఆర్థికమంత్రి శ్రీ చవాన్ ఖచ్చితంగా సూచించగలరనీ, 22 వ తేదీన ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశంలో అదనపు పన్నులు ప్రతిపాదించగలరనీ తెలుస్తున్నది. నేడు ప్రారంభమైన ఏ. ఐ. సి. సి. సమావేశం ఆర్థిక తీర్మానంపై జరిపే చర్చలలో ప్రభుత్వ వైఖరి సూచన ప్రాయంగా విదితం కాగలదని అనుకుంటున్నారు.

వివిధరకాల ఆదాయాలు గల వర్గాల వారి వద్ద గల ద్రవ్యాన్ని స్తంభింప చేస్తూ ఇటీవల మూడు ఆర్డినెన్స్‌లు జారీ చేయబడటంతో ప్రభుత్వం సంకల్పించిన ద్రవ్యోల్బణ నిరోధ చర్యలలో ఒక దశ పూర్తి అయింది. ఈ ఆర్డినెన్స్‌ల ద్వారా రు. 550 కోట్ల మేరకు ద్రవ్యం చెలామణి స్తంభించగలదని అంచనా వేయబడింది. అయితే కేవలం ఈ ఆర్డినెన్సులు మూడింటి ద్వారా ధరల పెరుగుదల అరికట్టబడుతుందని ప్రభుత్వ వర్గాలు కచ్చితంగా చెప్పలేకపోతున్నాయి. గిరాకీని తగ్గించటం ద్వారా ధరలను లొంగదీయడానికి జరిగిన ప్రయత్నం యిది. ఒకవంక గిరాకీ తగ్గుదలతో పాటు వేరొక వంక సరఫరా, అంటే ఉత్పత్తి అధికం అయితే కాని ధరలు బాగా తగ్గుముఖం పట్టవు. అందుకుగాను ఉత్పత్తిని ముఖ్యంగా అత్యవసర వస్తువుల ఉత్పత్తిని అధికం చేయటానికి ప్రభుత్వం గట్టిగా పూనుకొనవలసి వుంది.

వేతనాలు, కరువుభత్యం, విషయంలో జారీ చేయబడిన ఆర్డినెన్సు వల్ల కొంత సొమ్ము లభించినా ఆ ద్రవ్యం ప్రభుత్వపు బడ్జెట్ లోటును భర్తీ చేయటానికి వనికి రాదు. దానిని పొదుపు మొత్తంగా విడిగా వుంచాలని ఆర్డినెన్స్ నిర్దేశించింది. అంతే కాక ఈ ఆర్డినెన్స్‌ల వల్ల మూడవ వేతన సంఘం సిఫార్సులకు అనుగుణంగా కరువు భత్యాన్ని ప్రభుత్వం సవరించటానికి ఆటంకం లేదు. కాకపోతే అదనపు కరువుభత్యం ఉద్యోగులకు వెంటనే పూర్తిగా లభించదు. ఏమైనా ఈ అదనపు మొత్తాన్ని ప్రభుత్వం పూర్తిగా పూర్తిగా చెల్లించవలసి వుంటుంది. అంటే అందుకు అదనపు నిధులు కావాలి. అంతేకాక వాయిదా వేయటానికి వీలులేని ఇతర ఖర్చులు వున్నాయి. ఈ పరిస్థితిలో మొదట నిర్ణయించిన విధంగా బడ్జెట్ లోటును రు. 125 కోట్లకు మించనివ్వరాదనుకుంటూ ప్రభుత్వం తగు మాత్రంగా తీదనపునిధుల సేకరణకు అంటే అదనపు పన్నులకు పూనుకోక తప్పదని ఆర్థిక పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అదనపు లాభాలను తగ్గించటం, సంపన్న వర్గాల వృథా వ్యయాన్ని అరికట్టటం, వీలైనంత వరకూ దిగుమతులను నిరోధించటం అన్న లక్ష్యాలు ప్రాతిపదికగా ఈ ఆర్థిక చర్యలు రూపొందించబడగలవని అనుకుంటున్నారు.

ఆదాయపు పన్ను చెల్లించే వారి విషయంలో జారీ చేయబడిన నిర్బంధ డిపాజిట్ ఆర్డినెన్స్ వల్ల లభించే మొత్తాన్ని ప్రభుత్వ వినియోగించవచ్చా అన్న విషయం ఆర్డినెన్స్‌లో స్పష్టం చేయబడలేదు. ఈ ఆర్డినెన్స్ అధికార ప్రతి నిన్న పత్రికలవారికి అందజేయబడింది. దీని ననుసరించి పన్ను విధింపదగిన వ్యవసాయేతర ఆదాయమూ, వ్యవసాయం ద్వారా లభించే నికర ఆదాయమూ, రూ. 15100 మించకపోతే అతడు నిర్బంధ డిపాజిట్ చెల్లించ పనిలేదు. 15100 నుండి 15620 రూపాయల మధ్య ఆదాయం కలవారు ఆ ఆదాయం రు. 15000 కు మించి ఎంత వుంటే అంత మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. 15—25 వేల మధ్య ఆదాయం కలవారు ఆ ఆదాయంపై 4 శాతం డిపాజిట్‌గా చెల్లించాలి. 25000—70000 మధ్య ఆదాయం గలవారు మొదటి 25 వేల రూపాయలు క్రింద వెయ్యి రూపాయలనూ మిగిలిన మొత్తంపై ఆరు శాతాని డిపాజిట్‌గా చెల్లించవలసి వుంటుంది. రు. 70 వేలకు పైబడిన ఆదాయం కలవారు మొదటి 70 వేలపై 3700 రూపాయలనూ, మిగిలిన మొత్తంపై 8 శాతాన్ని డిపాజిట్‌గా కట్టాలి.

ఆర్డినెన్స్‌లపై పోషలిస్ట్ పార్టీ నాయకుల విమర్శ

ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌లు నీతిబిజాయితీతో పన్ను కట్టేవారినీ, చిన్నచిన్న పెట్టుబడిదారులనూ మాత్రమే దెబ్బతీయగలవనీ, బ్లాక్‌మార్కెట్, పన్నుల ఎగవేత, దొంగ వరుకు వ్యాపారం మున్నగునవి దీని ద్వారా విపరీతంగా ఆర్జించే కాంగ్రెస్ వారినీ, అధికారులను, వ్యాపారస్థులనూ అడిగే వారే లేరనీ సోషలిస్ట్ పార్టీ నాయకులు శ్రీ ఎస్. జి. గోరే, శ్రీ మధులిమాయే ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.

పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్న తరుణంలో ఈ ఆర్డినెన్స్‌లు జారీ చేయబడటం పార్లమెంటు ప్రతిష్టకూ, అధికారాలకూ సవాల్ అని వారు అభిప్రాయపడ్డారు.

సమితికార్యదర్శితో ఆర్చిబిషప్ మకారియోస్ సమాలోచన

ఐక్యరాజ్యసమితి, జులై 19: ఆర్చిబిషప్ మకారియోస్, లండన్ నుంచి యిక్కడకు చేరుకోవటంతోనే సమితికార్యదర్శి డా. వాల్డ్‌హీమ్‌ను కలుసుకున్నారు. వారి సమాలోచనలు ఒకగంటసేపు జరిగాయి. తరువాత విలేకరులు ఆయనను కలుసుకున్నారు. కాని ఆయనవట్టి ప్రకటన చేయలేదు.

సమితి కార్యాలయానికి చెందిన దాదాపు 200 మంది సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు.

ఒక రాజ్యాధినేతకు అర్హమైన స్వాగతసత్కారాలు ఆర్చిబిషప్‌మకారియోస్‌కు లభించాయని సమితి ప్రతినిధి ఒకరు తరువాత చెప్పారు.

సైప్రస్‌లో సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకున్న తరువాత యింతవరకు అమెరికా తీసుకున్న చర్య తనకు సంతృప్తి నిచ్చిందని, అంతకుముందు న్యూయార్క్‌విమానాశ్రయం వద్ద ముక్తసరిగా చేసిన ఒక ప్రకటనలో ఆర్చిబిషప్ తెలియజేశారు.

విమానాశ్రయం వద్ద గట్టి పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

సైప్రస్‌లో నూతన నాయకత్వాన్ని అమోదించటానికి అమెరికా సుముఖంగా వున్నట్లు కనిపిస్తున్నది.

అయితే ఆర్చిబిషప్‌మకారియోస్ ఐక్యరాజ్యసమితికి వచ్చివున్న దృష్ట్యా యిందుకు సంబంధించిన లాంఛనమైన చర్యలను జాప్యం చేస్తున్నట్లు చెప్పబడుతున్నది.

సైప్రస్‌లో రాజకీయ పరిస్థితి స్వయంగా ఒకదారికి వచ్చేవరకు నూతన ప్రభుత్వానికి గుర్తింపుకు వేచివుండటం అమెరికా అధికారిక వైఖరిగా వున్నట్లు కనిపిస్తుంది.

సైప్రస్‌లో ఎన్నికల: నూతన అధ్యక్షుని ప్రకటన

సైప్రస్‌లో ఒక సంవత్సరంలోపల ఎన్నికలు జరుగనున్నట్లు నూతన అధ్యక్షుడు నికోలస్ శాంప్సన్ ప్రకటించినట్లు తెలియవచ్చింది.

నూతన రాయబారులు, యితర దవుత్య ప్రతినిధులు త్వరలో నియమింపబడతారని ఆయన తెలియజేశారు.

ఆర్చిబిషప్ మకారియోస్‌చే యిటీవల తొలగించబడిన ఉద్యోగులను, అధ్యాపకులను తిరిగి ఉద్యోగాలలో చేర్చుకొనవలసిందిగా ఉత్తరువులు జారీచేశారు.

సైన్యం అధికారాన్ని కైవసం చేసుకున్న మూడురోజుల తరువాత సైప్రస్‌లో నిన్న చాలాభాగం నూతన నాయకుల పలుకుబడిలో వున్నట్లు కనిపించింది.

సోమవారంనాటి సైనిక తిరుగుబాటుకు తానే స్వయంగా బాధ్యుణ్ణి నూతన అధ్యక్షుడు శ్రీ శాంప్సన్, బ్రిటిష్ టెలివిజన్ గోష్ఠిలో చెల్లడించారు.

ఆర్చిబిషప్‌మకారియోస్ ఆఫరుస్థానంలోనే సైప్రస్ పతనంతో నికోలస్ శాంప్సన్ నూతన ప్రభుత్వం నెట్టగల ప్రతిఘటన అంతమైపోయింది.

సైప్రస్‌కు విమానాలలోను, సముద్రం మీద అదనపు సైనికబలాలను పంపుతున్నందుకు టర్కీ ప్రధాని శ్రీ ఎజ్‌విట్, గ్రీస్‌ను విమర్శించారు.

గుండెజబ్బుతో మేటి నటుడు రంగారావు హఠాన్మరణం

మద్రాసు, జులై 19: ఏ పాత్రనయినా అవలీలగా అద్భుతంగా పోషించగలడన్న యశస్సు గడించిన శ్రీ ఎస్.వి.రంగారావు నిన్న సాయంత్రం 5 గంటలకు గుండెజబ్బు వచ్చి కొద్ది క్షణాలలోనే మృతి చెందారు. డాక్టరు వచ్చి వైద్యం చేసే వ్యవధికూడా లేకపోయింది.

శ్రీ రంగారావుకు 56 ఏండ్లు. భార్య శ్రీమతి లీలావతి, ఒక కొడుకు, ఇద్దరుకూతుళ్ళు వున్నారు. సుమారు అయిదు మాసాలక్రితం హైదరాబాదులో వుండగా ఆయనకు గుండెజబ్బు వచ్చి కొంతకాలం ఆస్పత్రిలో చికిత్స పొందిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత క్రమంగా కోలుకొని మళ్ళీ ఫిలిం షూటింగులలో పాల్గొంటూవచ్చారు.

1945 లో 'పరూధిని' చిత్రంలో సినిమా రంగంలో ప్రవేశించిన శ్రీ రంగారావు తెలుగు, తమిళం, హిందీ భాషలలో ఇంచుమించు 300 చిత్రాలలో నటించారు.



ఆదిలో 'పెద్దకొడుకు', 'పాతాళభైరవి' 'నమ్మినబంటు', 'సర్వసాక్షి', 'బ్రతుకు తెరువు', 'బంగారుపాప' — ఇత్యాది చిత్రాలలోనూ ఇటీవల సంపూర్ణరామాయణం' 'తాత మనవడు', 'బంగారుకలలు' చిత్రాలలోనూ ఆయన నటన అనన్యసామాన్యమని అనిపించుకొన్నది.

స్వయంగా 'బాంధవ్యాలు', 'చదరంగం' చిత్రాలు తీసి ఆంధ్రప్రభుత్వ బంగారు, వెండి నంది బహుమతులు పొందారు.

నటుడిగా తమ విజయానికి ముఖ్యకారణం తమ ప్రతిభ మాత్రమే కాదనీ, ఆయా పాత్రలను సృష్టించి, నటింపించిన రచయితలుకూడా నని పదే పదే చెప్పుతూ నచ్చిన నటుడు బహుశా శ్రీ రంగారావు ఒక్కడే. ఆయన అంత నిగర్వి.

'సర్వసాక్షి'లో ఆయన కీచకపాత్ర నిర్వహణకు జకార్తాలో జరిగిన అంతర్జాతీయ ఫిలిం ఉత్సవంలో 'ఉత్తమ నటుడు' పతకం లభించింది. నటసార్వభౌమ బిరుదాంకితుడు కూడాను.

కృష్ణాజిల్లా నూజివీడులో జన్మించిన శ్రీ రంగారావు చిన్నతనంలోనే మద్రాసు వచ్చి తిరువళ్ళికేణిలోని హిందూస్కూలులోనూ, తర్వాత కాకినాడలోని పి.ఆర్. కాలేజీలోనూ చదువుకొని, బి.ఎస్.సి. పట్టం పొందారు. దరిమిలా అస్థిమాపక దళంలో పనిచేస్తూ శ్రీ బి.వి.రామానందం ప్రోత్సాహంతో సినిమా రంగంలోకి వచ్చారు. తర్వాత ప్రధానంగా శ్రీ నాగిరెడ్డి, శ్రీ చక్రపాణి, శ్రీ బి.ఎన్.రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహ అవకాశాలతో మేటినటుడుగా స్థిరపడిపోయారు.

శ్రీ రంగారావు ఆకస్మిక మృతికి గాఢ సంతాపం వెల్లడిస్తూ, ఆయన నటనా సామర్థ్యాన్ని, సద్గుణాలనూ కీర్తిస్తూ, ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి, మంత్రులు సర్వశ్రీ మండలి వెంకటకృష్ణారావు, భాట్టం శ్రీరామమూర్తి, చనుమోలు వెంకటరావు, అఖిలభారత ఫిలింనిర్మాతల మండలి అధ్యక్షుడు శ్రీ ఎ.ఎల్.శ్రీనివాసన్, దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ సుందర్‌లాల్ నహాతా ప్రభృతులు ప్రకటనలు చేశారు. దక్షిణభారత ఫిలిం పరిశ్రమకు శ్రీ రంగారావు మృతివలన పర్వతజీకొరత తీరేటట్టేదికాదన్నారు.

ముఖ్యమంత్రి సంతాపం

ప్రముఖ సినీనటుడు శ్రీ యస్. వి. రంగారావు మృతికి ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు తమ సంతాపమును వెల్లడించారు. ఆయన మృతి తలవిత్త ప్రపంచానికి, రంగస్థల కళలకు తీరనిలోటు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ పి. వెంకటసుబ్బారావు, మంత్రులు శ్రీ జి రాజారాం, శ్రీ జె. చొక్కారావు స్వర్గీయ రంగారావుకు జోహారు అర్పిస్తూ సం

గంటల పంచాంగం

శ్రీ ఆనంద సం. శ్రావణ శుద్ధ పాడ్యమి 1974 జులై 20 శనివారం శుద్ధ పాడ్యమి ప. 1—46, పుష్యమి ప. 3—14, వర్జ్యం రా. 2—28 ల 3—53 కు.

1974 జులై 21 ఆదివారం శుద్ధ విదియ ప. 10—00, ఆశ్లేష ప 12—19, వర్జ్యం రా. 10—58 ల 12—23 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1933—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరపర యా ప్రియముతన మనంబునకగు దా
నొరులకు నవి సేయుకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ ఆనంద సం. శ్రావణ శుద్ధ పాడ్యమి
శనివారం

విజయవాడ—గూడూరు రైల్వే విద్యుదీకరణ

విజయవాడ—గూడూరు రైల్వే విద్యుదీకరణ ప్రాజక్టు పనిని మందకొడిగా సాగించడమో, లేక తాత్కాలికంగా విరమించడమో జరుగవచ్చునని వెలువడుతున్న వార్తలు నిజమే అయితే ఈ ప్రాజక్టును గురించి ఆశ పెట్టుకున్నవా రందరికీ తీవ్ర ఆశాభంగాన్ని, ఆందోళనను కలిగిస్తాయనడంలో సందేహం లేదు. ఈ రైల్వే విద్యుదీకరణ ప్రాజక్టు గురించి దీర్ఘకాలం ఆలోచించి, ఎట్ట కేలకు ఆమోదించి, గత రెండు సంవత్సరాలుగా ప్రాథమిక పనులు పూర్తి చేసి, ఇప్పటికే మూడువ్వర కోట్ల రూపాయల ఖర్చుతో ప్రాజక్టు పని కొంత ముందుకు సాగాక, పునరాలోచన రావడం ఆశ్చర్యంగానే వున్నది. నిధులు లేవనే కారణంగా ఈ ప్రాజక్టు పనిని మందకొడిగా సాగించాలని లేదా తాత్కాలికంగా విరమించాలని అనుకోవడం కేవలం అర్థం లేనిపని. నిధుల కొరత ఈ నాటిది కాదు. అది ఇంతలో తీరేది కూడా కాదు. రైల్వేల ఆర్థిక పరిస్థితి నవ్యంగా లేదని అంగీకరించి నప్పటికీ కూడా ఉన్న నిధులతో నర్దుకు పోవాలేగాని, అవసరమనుకుని చేపట్టిన ఇటువంటి ప్రాజక్టులకు ధనాభావం నెపంతో విగ నామం పెట్టడం వివేకవంతమని పించుకోదు.

ఇప్పుడు ఈ రైల్వే విద్యుదీకరణను తొలగడ నిర్ణయించుకున్న ప్రకారం 1977లో పూర్తి చేయకుండా మందకొడిగా సాగిస్తూ మరి కొన్నేండ్లు పొడిగించడం జరిగితే లాభం గూబలలోకి వచ్చిన సామెతగా ఇప్పటి రు. 40 కోట్ల అంచనా రు. 80 కోట్లకు పెరిగి, కలిసి వచ్చే ఆదా కన్నా కలుగబోయే నష్టమే ఎక్కువ వుంటుంది. ఇక తాత్కాలికంగా విరమించడమేఅయితే, ఈ అంచనాలు ఎన్ని రెట్లకు పెరుగుతాయి. అసలు పునఃప్రారంభించడం సాధ్యమేనా అన్నది ఎవరూ చెప్పలేరు. మిగతా ప్రాజక్టుల విషయంలో ఇటువంటి మనకు బాగా అనుభవం అవుతూనే వున్నది. మద్రాసు — విజయవాడ రైలు మార్గం విద్యుదీకరణ వలన ఇప్పటి నిర్వహణ ఖర్చులో ఎంతో కలసి వస్తుందని, పైపెచ్చు పెట్టిన పెట్టుబడిపై పది, పన్నెండు శాతం ప్రతిఫలం లభిస్తుందని అంచనా వేసి పని ప్రారంభించినప్పుడు ఆ పని ఎంత త్వరగా ముగిస్తే అంత లాభం గదా!

గడచిన పాతికేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో క్రొత్తగా వేసిన రైలు మార్గం ఒక్కటీ లేకపోగా, కనీసం ఈ విద్యుదీకరణ ప్రాజక్టు ఆయినా పూర్తి అవుతుందని ఆశించగా, దీనికి కూడా విఘాతం ఏర్పడుతోంది. దీని సంగతే ఇలా అయితే ఇంకా బాలారిష్టదశ గడవని బీబీనగర్—నడికుడి రైలు మార్గం నిర్మాణం అవుకుందన్న నమ్మకం ఎక్కడ? రాష్ట్ర ప్రభుత్వం త్వరగా మేల్కొని, కేంద్రప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, ఈ ప్రాజక్టుల పని అనుకున్న ప్రకారం కొనసాగేట్టు చేయడం ఎంతయినా అవసరం.

అన్ని వైద్య కళాశాలల్లో ఒకే విద్యా విధానం: విశ్వవిద్యాలయాల సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 19 : రాష్ట్రంలోని అన్ని వైద్యకళాశాలల్లోను ఒకే రకమైన విద్యావిధానం, అడ్మిషన్ పద్ధతులు వుండాలని మూడు విశ్వవిద్యాలయాలు ఉపాధ్యక్షులు అభిప్రాయపడుతున్నారని, ఈ విషయమై వీరు ఒక నెలలో నివేదికను ప్రభుత్వానికి అందజేయగలరని నిన్న శాసనసభలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు వెల్లడించారు.

వైద్య, ఆరోగ్య శాఖల పద్దులపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ, కలి నిరోధానికిగాను ప్రస్తుతం ప్రతి జిల్లాకు ఒక ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌ను నియమించదలచామని, ఈ సిబ్బందిని క్రమంగా పెంచుతామని చెప్పారు. మంత్రి సమాధానం అనంతరం పద్దులను సభవారు ఆమోదించారు. ప్రతిపక్ష సభ్యుల కోత తీర్మానాలు వీగిపోయాయి.

ఈ శాఖ చాలాకాలంనుంచి క్రమశిక్షణకు దూరంగా వుంటూ వచ్చిందని, అందుచేత శాఖలో క్రమశిక్షణ తేవడానికి గ్రామాల, పట్టణాలలో వైద్య పదుపాయం సరిగాలేనందున శాఖను పునర్వ్యవస్థీకరణం చేయదలచామని మంత్రి చెప్పారు.

కత్తిపోట్లు వస్తూంటే, ఈ కత్తి వెనుక పెద్ద మనుషులు, పెద్ద పర్తకులు వున్నారని, చిన్నవారిని బాధించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని చెప్పారు.

డైరెక్టరేటులో కొన్ని అవక తవకలు వున్నాయని, వాటిని సరిదిద్దుతామని అన్నారు.

కుటుంబ నియంత్రణను ప్రవేశపెంచి, మన రాష్ట్రంలో నేడాదికొక జిల్లాకు సరిపోయే టంతమంది పుడుతున్నారని, కనీ లలలో కుటుంబనియంత్రణ ప్రచారం వేరువిధంగా సాగాలని, ఒందుకు సర్పంచ్‌ల, సమితుల అధ్యక్షుల సహకారం అవసరమని అన్నారు.

ఆగస్టు 15 నుండి బైలదిల్లా—విశాఖ మధ్య ప్రయాణికుల రైళ్లు

విశాఖపట్నం, జులై 19 : బైలదిల్లా విశాఖపట్నంల మధ్య రైలుమార్గంపై ఆగస్టు 15 నుండి ప్రయాణికుల రైళ్ళను ప్రారంభిస్తారు. ప్రస్తుతము ఈ మార్గం ద్వారా విశాఖపట్నం రేవుకు బొగ్గు రవాణా మాత్రం రవాణా అవుతున్నది.

నాన్‌గెజెటెడ్ సాంకేతిక సిబ్బంది వేతనాలు

హైదరాబాద్, జులై 19 : పారిశ్రామిక శిక్షణ సంస్థలలో పనిచేసే నాన్ గెజిటెడ్ సాంకేతిక సిబ్బంది వేతనాలు త్వరలో సవరించనున్నట్లు కార్మికమంత్రి శ్రీ అనకాపల్లి లక్ష్మణదాసు శాసనసభలో తెలియజేశారు.

శ్రీ పి. సన్యాసిరావు (కి) ప్రశ్నకు సమాధానమిస్తూ వారి వేతనాలసవరింపు గురించి అర్థికశాఖ ఆమోదానికి ప్రతాపను ఆరుదవ ప్రణాళికలో వెంటనే అనుల చేస్తామని మంత్రి చెప్పారు.

వివిధ శాఖలు తమకు తాముగా వేతనాలు సవరించకపోవడం సాధారణ పరిపాలనా శాఖ ఆదేశాలు వున్నాయా అని శ్రీ ఎ. శ్రీరాములు ప్రశ్నించగా ఎ. టి. ఐ. సాంకేతిక సిబ్బంది వేతనాల సమస్య చిరకాలంగా అపరిష్కృతంగా వున్నదని అన్నారు. వేతనాల సవరింపువల్ల 205 లక్షల రూపాయలు వ్యయం అగలదని మంత్రి అన్నారు.

టవర్ ఆఫ్ లండన్‌లో బాంబు పేలుడు: 20 మందికి గాయాలు

లండన్, జులై 19 : చరిత్ర ప్రసిద్ధమైన 'టవర్ ఆఫ్ లండన్'లో మొన్న బాంబు పేలుడు సంభవించి సుమారు ఇరవై మంది గాయపడ్డారు. బ్రిటన్‌లోని చారిత్రక కట్టడాలలో ఇటువంటి దాడులు జరుగడం ఇది ఒకనెలలో రెండవ సారి.

ఈ బాంబు పేలుడు ఐరిస్ తీవ్రవాదుల పని అయినట్లు కనబడుతున్నది. పేలుడు సంభవించిన సమయంలో ఆ ప్రాంతం విదేశ యాత్రికులతో కిక్కిరిసి పోంబు వున్నది. వారిలోచాలా మంది విదేశాలనుండి వచ్చారు.

సరిగా నెల్లాళ్ల క్రితం పార్లమెంటు భవనాలలోని వెస్ట్ మినిస్టర్ హాల్లో బాంబు పేలి నదకొండుమంది గాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్‌లో సాంస్కృతికోత్సవాలు

హైదరాబాదు, జులై 19: తెలంగాణాలో వరంగల్లులోను, రాయలసీమలో అనంతపురంలోను, సర్కార్స్‌లో విజయవాడలోను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు సాంస్కృతికోత్సవాలు నిర్వహిస్తుంది.

ఒక్కొక్క ప్రాంతానికి పదిహేనురూపాయల చొప్పున రాష్ట్రప్రభుత్వం 30 వేల రూపాయలు మంజూరుచేసింది.

పై మూడు జిల్లాల కలెక్టరులను కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

కీరసనాయిలు ధర లీటరు రు. 1_05

మద్రాసు, జులై 19 : కీరసనాయిలు చిల్లర అమ్మకం ధరను లీటరు రు. 1—05 పైసలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. టోకు ధర 200 లీటర్లు గల పీపాకు రు. 201—50 పైసలుగా వుంటుంది.

భారతీయ భాషల అవినాభావ సంబంధం

రాష్ట్రపతి గిరి అభిభాషణ

మద్రాసు, జులై 19 : ఆర్య ద్రావిడ సంస్కృతి సమ్మేళనం నుండియే భారతీయ సంస్కృతి, నాగరికత ఆవిర్భావం చెందాయని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అన్నారు.

తమిళం, సంస్కృతం, ఇతర భారతీయ భాషల పరిశోధన సంస్థ భవనానికి నిన్న ఆయనకు శంకుస్థాపన చేసారు రాష్ట్రపతి. భారతీయ భాషలన్నిటి మధ్య అవినాభావ సంబంధం వుందనీ, ఒక భాషలోని విశేషాలను మరొక భాష గ్రహిస్తూ పెంపొందాయనీ, భాషల మధ్యగల సంబంధాలు ఆయా భాషల వారిని సన్నిహితం చేయాలనే కాని దూరం చేయరాదనీ ఉద్బోధించారు.

దేశాన్ని సమైక్యంగా వుంచుతున్న శక్తి సంస్కృత భాష అనీ, ఈ భాషకూ, ప్రాచీన ద్రావిడ భాష అయిన తమిళానికీ, ఇతర భారతీయ భాషలకూ మధ్యగల సంబంధాలను పటిష్ఠం చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసి వుందనీ, ఆయన అన్నారు. ఈ సందర్భంగా భాషా పరిశోధన సంస్థ స్థాపనకు ఎంతైనా ప్రాధాన్యత వుందని రాష్ట్రపతి అన్నారు.

శంకుస్థాపన ఉత్సవానికి ఒక సందేశం పంపుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి భాషాభిమానం అన్నది సంకుచిత భాషా దురభిమానం కాకూడదని అన్నారు.

తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

స్వాగతోపన్యాసం చేసిన శ్రీ ఎం. ఎ. ముత్తయ్యచెట్టియార్ భాషా పరిశోధన సంస్థకు మూడు లక్షల రూపాయల విరాళాన్నే కాక సంస్థ నిర్వహణ ఖర్చులకుగాను నాలిగవ 2000 రూపాయల విరాళం యివ్వగలమని కూడా ప్రకటించారు.

వందన సమర్పణ చేసిన శ్రీ ఎం. ఎ. ఎం. రామ స్వామి శివేంకటేశ్వరస్వామి ప్రతిమ గల ఒక చిన్న పూజా మందిరాన్ని రాష్ట్రపతికి బహూకరించారు.

రాధాకృష్ణన్ ఆరోగ్యం: రాష్ట్రపతి పరామర్శ

మద్రాసు, జులై 19 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న ఇక్కడి కె. జి. ఆసుపత్రికెళ్లి పూర్వపు రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను చూచారు. ఆయనతోపాటు రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. కె. షా కూడా వెళ్లారు.

డా. రాధాకృష్ణన్ కె. జి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన రాష్ట్రపతి పోస్తు, గవర్నర్‌లోను కొన్నిమాటలు మాట్లాడారని ఆసుపత్రి డాక్టర్ తెలిపారు.

కాశ్మీర్ పాకిస్తాన్‌చేతుల్లో కీలుబొమ్మ కాదని అబ్దుల్లా

శ్రీనగర్, జులై 19 : కాశ్మీర్ పాకిస్తాన్ చేతుల్లో కీలుబొమ్మ కావడాన్ని ఎంతమాత్రం అనుమతించడం జరగదని షేక్ అబ్దుల్లా గత రాత్రి ఉద్ఘాటించారు.

పాకిస్తాన్‌కు, కాశ్మీర్‌కుగల అనుకూలతలో ప్రాథమిక విషయాలలోనే వైరుధ్యం వున్నదని షేక్ ఆల్‌వాక్‌లో బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

కాశ్మీర్ రెండు రాజ్యాంగ సిద్ధాంతాన్ని ఎప్పుడూ ఆమోదించలేదని ఆయన అన్నారు.

భారత్ సెక్యులరిజం, ప్రజాస్వామ్యం, సోషలిజం వంటి ఉన్నత ఆదర్శాలు గల దేశమని, దేశ విభజనకు చాలాకాలం ముందే కాశ్మీర్ ప్రజలు ఈ ఆదర్శాలని ఆమోదించారని షేక్ అన్నారు.

"మేము ఈ ఆదర్శాలను తిరస్కరించే దేశంలో ఏమి చెయ్యగలం? భారత దేశంలో ఏవో కన్నా లోపాలు వున్నప్పటికీ కనీసం ఒక ముస్లిం రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత పదవులను చేపట్టే అవకాశమైనా వున్నదే" అని ఆయన అన్నారు.

షేక్ ప్రసంగించిన ఈ సభకు దాదాపు 60 వేలమంది జనం వచ్చారు.

తాము రాష్ట్రంలో స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించిన రోజులించి, తమ దోరణిని మార్చుకోవడంగాని, సిద్ధాంతాలను వదులుకోవడంగాని చెయ్యలేదని, అయితే పాకిస్తాన్ రేడియో తమను గురించి లేనిపోని ప్రచారం సాగిస్తుందని ఆయన అన్నారు. తమ ప్రజలలో తమకు వున్న పలుకుబడిని పెంచుట్టడానికి 1953తో తరువాత భారత్ ఏ విధంగా విఫలమైనదో పాకిస్తాన్ కూడా అదే విధంగా విఫలం కాగలదని ఆయన అన్నారు. ఈ విధమైన ప్రచారంవల్ల పాకిస్తాన్ తనకు తానే పనిచేసుకుంటుందని ఆయన చెప్పారు.

తిరుగుబాటు నాయకుని పతకం

ఢాకా, జులై 19: ప్రస్తుతం కరాచీలో వున్న మిజో తిరుగుబాటు నాయకుడు శ్రీ లాల్డంగా భారత్—బర్మా సరిహద్దులో, ఆరకాన్‌కు తిరిగివచ్చి, వర్షబుతువులో మిజోరమ్‌లో పెద్ద పెట్టున చర్యలకు ఉపక్రమించవచ్చునని "బాంగ్లాదేశ్ న్యూస్" ప్రకటించింది.

సైప్రస్ చుట్టూ 'నాటో' నౌకల సమీకరణ

ఏథెన్స్, జులై 19 : సైప్రస్ చుట్టూ నిన్న 'నాటో' దేశాల యుద్ధనౌకలు సమీకరింపబడ్డాయి. మకారియోస్ ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని, తిరుగుబాటుకు బాధ్యులైన గ్రీక్ అధికారులను తొలగించాలని 'నాటో' కోరింది.

ఇది యిలా వుండగా సైప్రస్‌లో గ్రీక్ అధికారులు ఏర్పాటు చేసిన ప్రభుత్వంతో తనకు ఎలాంటి సంబంధంలేదని ప్రకటించవలసిందిగా గ్రీస్‌పై యితర దేశాల వత్తిడి ఎక్కువైంది.

సైప్రస్‌చుట్టూ టర్కీ తన నౌకా, వదాతి బలాలను పెంచుతూవుంది. సైప్రస్‌లోని టర్కిష్ ప్రజలను రక్షించుకునేందుకు తనకు సర్వసౌకర్యాలు వున్నాయని ప్రకటించింది.

ఇరదుమోదట గ్రీస్‌కూడా తన విమాన, వదాతి బలాలను సన్నద్ధంచేసింది. సైప్రస్ పై వైపుగా నౌకలనుకూడా పంపినట్టు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

జాతీయం బ్యాంకులకు చవాన్ సలహా

న్యూఢిల్లీ, జులై 19: బ్యాంకులను జాతీయం చేసిన అనంతరం అవి ఎన్ని కొత్త శాఖలు ప్రారంభించి, ఎన్ని డిపాజిట్లను సేకరించినా చిన్నతరహా ఋణాలు కావలసిన వారికి అవి లభించడం లేదని ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ అన్నారు. ఇతర రంగాలలో ఎన్ని మన విజయాలు సాధించినా ఈ విషయంలో అభివృద్ధి అంతగా కానరాదన్నారు. బ్యాంకులను 1969లో జాతీయంచేసినవిషయం తెలిసిందే.

జాతీయం చేసిన అయిదేళ్ళవ్యవధిలో బ్యాంకింగు రంగం సాధించిన ఫలితాలను సమీక్షిస్తూ, "మన సమస్యలు, కష్టాలు, జయాపజయాలు ఎన్ని ఉన్నా కొన్నేళ్లు క్రితంకన్నా ఇప్పుడు బ్యాంకింగ్ పరిక్రమను అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా తోడ్పడుతున్నదనే చెప్పాలి" అని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

ఏ దశలోనైనా ఋణాల క్రింద ఎంత మొత్తం ఖర్చాలన్న విషయంలో బ్యాంకులు "చాలా జాగ్రత్త" వహించవలసి ఉదంటుందని ఆయన అన్నారు. ప్రస్తుత ధరల పరిస్థితిని ప్రస్తావించి, బ్యాంకులు ఈ దశలో తగు జాగ్రత్త వహించవి వక్కంలో "ద్రవ్యోల్బణం అనే అగ్నిలో అజ్యం పోయడమే" కాగలదని హెచ్చరించారు.

అందుకనే బ్యాంకులు ఇప్పుడు ఋణాలను అదుపు చేస్తూ ఉన్నాయని శ్రీ చవాన్ అన్నారు. మొత్తం ఋణాన్ని దాని ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పంచవలసి ఉంటుందని, ఉత్పత్తిని పెంచి, సాంఘిక లాభాలను సమకూర్చేవనులకే ఋణాలు ఇవ్వడం జరగాలిగాని, అనవసరమైన, ఆపాంఘిక కార్యక్రమాలకు ఋణాలు ఇవ్వరాదన్నారు.

బ్యాంకింగు రంగం లాభనష్టాలను బేరీజు చేస్తూ, ప్రభుత్వరంగంలోని బ్యాంకుల కార్యకలాపాలు వ్యవసాయ రంగానికి కూడా విస్తరించాలని, అందుకు అని గట్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు. వ్యవసాయ ఋణాల క్రింద ఇంతవరకు రు. 16 లక్షలు మాత్రమే సమకూర్చడం జరిగిందని, వ్యవసాయంలో నిమగ్నులైన వ్యక్తుల సంఖ్యతో పోల్చిచూస్తే ఇది "రెక్కలోదికారు" అనిఆయన అన్నారు.

వాణిజ్యబ్యాంకులు వ్యవసాయదారులకు ఋణాలు సమకూర్చేందుకు పిలుగా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణాల్లోనూ, తదితరరంగాలు తగు చర్యలు తీసుకోవాలని శ్రీ చవాన్ అన్నారు.

నామమాత్రం రేట్లకు ఋణాలు తీసుకోలేక బలహీన వర్గాలకు తక్కువ రేట్లకు ఋణాలు సమకూర్చడాన్ని బాగా ప్రోత్సహించాల్సి ఉన్నదని కూడా ఆయన అన్నారు. లాభదాయకమైన ఋణాల క్రింద 1973 వరకు 2,30,000 మంది 4శాతం వడ్డీతో 10 కోటు చెల్లించడం జరిగిందని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

బ్యాంకుల జాతీయాని విమర్శించే వారు బ్యాంకులలో పనియోగదారుల సేవలు క్షీణిస్తున్నాయంటున్నారని, సేవాభావంతోను, నిమగ్నతతోను పనిచేసే ప్రజారంగాన్ని గురించి ప్రజలలో బయలుదేరిన ఈ దురభిప్రాయాన్ని తుడిచిపెట్టవలసిందిగా ఆయన బ్యాంకు ఉద్యోగులకు సలహా ఇచ్చారు.

ఆయా రంగాలకు సహాయం

జాతీయం అయిన బ్యాంకులు ఆయా రంగాలకు చేసిన సహాయం వివరాలు:

ప్రాధాన్యరంగాలకు, నిర్లక్ష్యం చేయబడుతూనే వచ్చిన ఇతరరంగాలకు, అంటే వ్యవసాయం, ఆహారోత్పాదకరణ, ఎగుమతి, అమ్ము పరిశ్రమలు, రోడ్డు, జలమార్గ రవాణా ఆస్తి రేటర్లు, చిల్లరవ్యాపారం, చేనుతరహావ్యాపారం, వృత్తి, స్వయంఉపాధికల వ్యక్తులు, విద్య రంగాలకు బ్యాంకుల ఋణసహాయం 1969 జూన్‌లో రు. 995 కోట్లు వుండగా అది 1974 ఏప్రిల్‌లో రు. 3038 కోట్లకు పెరిగింది. ఈ అడ్వాన్సులు మొత్తం అడ్వాన్సులలో 39.6 శాతం వున్నాయి.

వ్యవసాయ సరఫరా అక్కౌంట్లు 1969 జూన్‌లో 1.64 లక్షలు మాత్రమేవుండేవి. అవి 1973 డిశంబరుకు 17.84 లక్షలకు పెరిగాయి. డబ్బుపరంగా చెప్పాలంటే అవి రు. 162 కోట్లనుండి రు. 547 కోట్లకు పెరిగాయి.

బ్యాంకులు అడ్వాన్సుల క్రింద పత్రాలు, ఎరువులు, క్రిమిసంహారకౌషధాలు, తదితర వ్యవసాయ పెట్టుబడుల కొనుగోలుకు స్వల్ప కాలిక ఋణాలను భూమిని శాశ్వతంగా బాగు చేసుకోవడానికి, బావులను త్రవ్వడానికి, గొట్టం బావుల త్రవ్వకానికి, ట్రాక్టర్లు, పంపుసెట్టు లాంటివి కొనడానికి నుధ్యతరహా ఋణాలను, పశుపోషణ, కోళ్ళపెంపకం, మత్స్య పరిశ్రమ, గొర్రెల పెంపకం వంటి వ్యవసాయానికి అనుబంధమైన కార్యకలాపాలకు, వ్యవసాయ పట్టభద్రులు, ఇంజనీర్లు నెలకొల్పే వ్యవసాయపరిశ్రమ కేంద్రాలకు ఋణసహాయాన్ని ఇచ్చాయి.

వాణిజ్య బ్యాంకులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు కూడా ఋణ సహాయం ఇస్తున్నాయి. ఈ సంఘాలకిచ్చిన ఋణాలు 1973 డిశంబరుకు రు. 16.64 కోట్లు వున్నాయి. అవి 1.21 లక్షల ఎక్కౌంట్లలో వున్నాయి.

వాణిజ్య బ్యాంకుల డిపాజిట్లు 129శాతం పెరిగాయి.

స్టేట్‌బ్యాంకు, దాని అనుబంధ సంస్థల డిపాజిట్లు రు. 1239 కోట్లనుండి రు. 3007 కోట్లకు పెరిగాయి. వద్దాలుగు జాతీయం బ్యాంకుల డిపాజిట్లు రెట్టింపుకన్నా పెరిగాయి. అది రు. 5927 కోట్లువున్నాయి ప్రయివేటుపరంగలోని బ్యాంకుల డిపాజిట్లు రు. 774 కోట్లనుండి రు. 1701 కోట్లకు పెరిగాయి.

విజయవాడ-గూడూరు రైలు మార్గంవిద్యుదీకరణవాయిదా

విజయవాడ, జులై 19 : విజయవాడ—మద్రాసు రైలుమార్గం విద్యుదీకరణలో భాగంగా తలపెట్టిన విజయవాడ—గూడూరు మార్గం విద్యుద్దీకరణను పూర్తిగా విజవాడకు పోయినా, దాని పని కొంత ముందగింపచేసే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సంగతి ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ప్రస్తుతం బడ్జెట్ కోటుకారణంగా రైల్వే అనే ఖర్చులు బాగా తగ్గించాలని కోరడం జరిగిందని కూడా తెలుస్తున్నది. ఈ కోత పంద్రంలో విజయవాడ—గూడూరు రైలు మార్గం విద్యుదీకరణకు చాలా తక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది. కనుక బారీ ఖర్చుతో కూడిన ప్రాజెక్టు వాయిదావేయాలన్న నిర్ణయం అంటూ జరిగితే ఈ పథకానికి ముందు చెప్పిన తగులుతుం దనడం తప్పనిసరి కాగలదు.

రు. 40 కోట్లు ఖర్చుతో 1977అంతానికి దీనిని పూర్తిచేయాలని ప్రారంభంలో సంకల్పించారు. అందువల్ల ఏటా 4శత రు కోట్లు ఖర్చు కలిసిరాగలదని కూడా అనుకున్నారు. విద్యుదీకరణ ద్వారా ఆ మార్గంలో పెట్టుబడిపై ఆదాయం 10 నుంచి 12 శాతం వరకూ ఉండగలదని అంచనా వేయడం కూడా జరిగింది.

ఈ ప్రాజెక్టుకు కావలసిన వ్యవస్థను సృష్టించడం, పైపై నిర్మాణాల తదితర పనులకు కంట్రాక్టులు ఇవ్వడం కూడా పూర్తి అయింది. ఈ పథకం క్రింద రు. 3.5 కోట్లు ఇంతకు ముందే ఖర్చుచేయడమైంది. కంట్రాక్టర్లు విజయవాడలో తమ తమ కార్యాలయాలు నిర్మాణం చేసుకుని పనూ సామగ్రులు సమకూర్చుకోవడం ప్రారంభించారు కూడాను.

ఇప్పటికే ఈపనిలో 300 మంది ఉద్యోగులు, 700 మంది దినకూలీలు నిమగ్నులై పనిచేస్తున్నారు. పని బాగా సాగటం మొదలయితే వారి సంఖ్య వరుసగా 600కు, 2000 కు పెరిగే అవకాశం ఉంది.

ఈ స్థితిలో దీనివాయిదా చేయడం గాని, ఆలస్యం చేయడంగాని జరిగితే దీని నిర్మాణ ఖర్చులు పెరగడమేగాక, ఈ ప్రాంతంలో ఉద్యోగావకాశాలు కూడా దెబ్బతినిపోయే ప్రమాదం ఉంది.

ఈ పథకాన్ని నిలిపివేయడమో, లేక నెమ్మదిగా కొనసాగించడమో జరగవచ్చునన్న వార్తపై దక్షిణమధ్యరైల్వే మజ్దూర్ సంఘం తన ఆందోళనను వెల్లడించింది. అలా జరుగ నివారదని నిశ్చయించింది. ఈ ప్రాంతాభివృద్ధి దృష్ట్యాను, ఇందువల్ల కలుగుల ఉద్యోగావకాశాల దృష్ట్యాను రైల్వే బోర్డువారు ఈ పనిని మందగించివేయడంగాని, వాయిదావేయడం గాని చేయరాదని కోరింది. కేంద్రంలో వెంటనే ఈ విషయమై చర్చలు జరుపవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని, సత్వర తీసుకు రావలసిందిగా ప్రజలను ఈ సంఘం వారు కోరారు.

రాగితీగెల దొంగలతో సంఘర్షణ: పోలీసుమృతి

తుంగూరు, జులై 19: హైగ్లేల్, భీమ సముద్రాల మధ్య టెలిగ్రాఫ్ తీగెలనుండి రాగితీగెను తస్కరిస్తున్న దుండగులతో సంఘర్షణలో ఒక పోలీసుజవాన్ మరణించినట్టు, మరొకరు గాయపడినట్టు తెలిసింది. ఈ సంఘటన గత రాత్రి జరిగింది.

నీపా ఏజెంట్ల నియామకం

పూనా, జులై 19 : చిన్న పత్రికలకు కాగితం సరఫరా చెయ్యడానికిగాను నీపా మిలువారు, విజయవాడ, హైదరాబాద్, ఢిల్లీ, పరిదాబాద్, జలంధర్, కాన్పూర్, ఆక్రో, బొంబాయి, పూనా, అహమ్మదాబాద్, కలకత్తాలలో పాడికర్ ఏజెంటను, స్థాకిస్టు లను నియమించారు.

సుందరకాండ

యామిజాల పద్మనాభస్వామి.

64 వ సర్గ

తత్ప్రత్యుక్తా నిశాదం తం
కపీనాం కపిసత్తమః
ఆయతాంచితలాంగూల
స్సాభవత్ ప్రాప్తమానసః 39

వానరులు వీరవీర శబ్దం విని వానరేంద్రుడు చెప్పినది సంతోషముతో పొడగాటలోకును ఇటూ అటూ ఒక సారు ఆడించాడు.

(సుగ్రీవుడు లోకాడించడం వానర సహజమైన ఆనందాతిశయాన్ని సూచిస్తూంది.)

ఆజగ్ము స్సేపి హరయో
లాంగూలధ్వనిం కాంక్షిణః
అంగదం పురతః కృత్వా
హనుమంతం చ వానరమ్ 40

అంతతో ముందు అంగదుడు తరువాత హనుమంతుడు — ఆవరుసలో వానరులు ఎంత వేగం శ్రీరాముని చూస్తామా అనే ఉత్సాహం ఉరకలు వేస్తుండగా వచ్చారు.

తేంగద ప్రముఖా వీరాః
సమ్ప్రాప్తాశ్చ మదాన్వితాః
నిపేతుః పృథివీపృష్ఠే
నమేతే రాఘవస్య చ 41

అలా మహానందభరితులై వనిసాధించుకుని వచ్చినవే స్వాతిశయముతో అంగదుడు వానరవీరులు రామ లక్ష్మణ సహితుడై ఉన్న వానరేంద్రుని తగ్గర దిగారు.

హనుమాంశ్చ మహాబాహుః
ప్రణమ్య శిరసా తతః
నియతా మక్షతాం దేవీం
రాఘవాయ న్యవేదయత్ 42

తరువాత వీరాంజనేయుడు శిరసా నమస్కరించి శీలసంపదతో వి విధమైన అపాయం లేకుండా ఉన్న సీతాదేవి సమాచారాన్ని శ్రీరామునకు విన్నవించాడు.

(సశేషం)

మాడూరిసమస్య

చల్లపాలెం కొరత

(10రూ.లుబహుమతిపొందిన లేఖ)

నూ వూరిలో తపాలా ఆఫీసు లేనందువలన కార్డుకీ కూడా 2 పై. దూరం వెళవలసి వస్తోంది. తపాలా కూడా సరిగ్గా అందదు.

బి. వెంగారెడ్డి, చల్లపాలెం. పోస్టుపాలెం పోస్టు, శ్రీకాకుళం తాలూకా, ఎ.పి.

యువభారతీయుల మూడు కథాసంకలనాలు

1. ఉదయం.
68 పేజీలవెల :2 రూపాయలు.
2. కథావాహిని.
(1, 2, భాగాలు,) 65 పేజీలు + 65 పేజీలు. భాగం ఒకటికి వెల రు. 2— ప్రతులకు : యువ భారత 3, కింగ్స్‌వే, సికిందరాబాదు— 3.

ఉదయం:—

కేలాని, నరివెంట కృష్ణమూర్తి వంటి ఎన్ని ప్రతిష్ఠలతో పాటు — వ్యక్తిలో మొగ్గలా ఉన్నవారి రచనావ్యాసంగాన్ని ముగ్ధ మనోహరంగా నికసింపజేసి వారి ప్రతిభా పరిమళాన్ని ఎదిమందికో— వంచిపెట్టే సదికొందు కథానికల సంపుట 'ఉదయం'. గమ్యమైన రచనాశిల్పి కేలాని ముఖపత్ర చిత్రాలంకరణ కొత్త పద్ధతిలో ఉంది. నర కలహం, ప్రేమ, నాటి రచయిత దాన. పిల్లవాని మనస్తత్వ చిత్రణం, బావుకు సిద్ధపడ్డ కన్య జీవితం, పేపాలం, రమ్మ, రవుడి మూకచేత వెరవబడ్డ యిల్లాలి మనోవేదన, కులాంతర వివాహం, మొదలైన ఎనిమిదు కథలు అన్నీ ఎర్రాలారాని ఆకర్షించేవిగా ఉన్నవి. కథల ముగింపుఅన్నీ ఆశాజనకంగానే ఉన్నా 'సంతృప్తి' ముగింపు మాత్రం ఆదునికులకు అసంతృప్తి కలిగిస్తుంది. ఎందు నిడివి విస్తరించాడ నివిధిలు జరిపి నట్టుంది. కథలో పాయింటును రెండుగా రేగింపు, కిన్నాను మాత్రమే ముగింపులో పాయింటు మూలబడి కిన్నాను నిరసన్న పోయింది. 'వ్యయాసమాజ' స్థాపకుడు తగ్గించి పుంటే పాయింటు కింద బలంపడ్డ ఉండేది. మొత్తంమీద ప్రయోజనాత్మకమైన మంచి కథల సంపుట 'ఉ

తంతి తపాలా శాఖ—టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు టెండరులు ఆహ్వానించి అర్హతగల సి. పి. డబ్ల్యు. డి. లైసెన్సు కంట్రాక్టర్లనుండి మరియు తగిన అనుభవంలో సమానమయిన రాష్ట్ర పి.డబ్ల్యు.డి., ఎం.ఇ.ఎస్., రైల్వేలకు చెందిన కంట్రాక్టర్లనుండి భారత ప్రెసిడెంటు తరఫున సీలుచేసిన అయిదుసంవత్సరాల టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ (పి అండ్ టి), సౌత్ నం. 3—4—847, బర్కత్‌పురా, హైదరాబాద్—500027 (ఆం. ప్ర.) వారు తేది 31—7—74 సా. 3 గంటలవరకు స్వీకరించెదరు.

పని పేరు	అంచనా విలువ	ధరావతు	టెండరు ఫీజు (వాపసుకాదు)	కాల పరిమితి
	రు.	రు.	రు.	
పాలకొల్లు వద్ద టెలిఫోన్ ఎక్స్ఛేంజి భవనము నిర్మాణము ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ పనులతో సహా.	273840	6846	15+ 3¼% సే. టా.	18 (పద్నెనిమిది) నెలలు

టెండర్లు అదే రోజు సా. 3—30 గంటలకు తెరువబడును. ధరావతు డబ్బును బిడ్డర్యు బ్యాంకు పూచీగల డిమాండు డ్రాఫ్టుగా లేదా పెడ్యూల్డు బ్యాంకులో చెల్లించిన సాంవిధ డిపాండు డ్రాఫ్టును తప్పక కాంట్రాక్టు ఆఫీసులో ఉంచి టెండరులు ఒకవైపున కవర్లో ఉంచి టెండరులు ఒకవైపు వేయవలెను. టెండరు ఫారములు నిబంధనలను సెట్టు 1 కి రు. 15 + 3½% (సేల్సుటాక్సుతో కలిపి) లు చెల్లించి ఆఫీసు పని రోజులలోపల తేది 29—7—74 సా. 3 గంటల వరకు ఈ ఆఫీసులో మరియు ఇటీవలి ఇన్‌సెంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు నిజమైనవి అయినట్లు తగిన ఋజువులు చూపుపరచవలెను.

ధరావతులు మరియు టెండరు డాకుమెంట్లు పొందగోరువారు వానిని దిగువ సంతకము దారు ఆఫీసులందు మరియు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, సివిల్ యింజనీరింగ్ డివిజన్ డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శాస్త్రిభవన్, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండియు తేది 21—7—74 నుండి 17—8—1974 వరకు యే పని దినములలోనైన ఉదయం 10 గంటల నుండి సా. 4 గంటలమధ్య నగదు ఫారము మరియు క్రింద పైన తెలుపబడిన మిత్రముగు చెల్లించి పొందవచ్చును. టెండరు పై తరఫు మరియు సరిమానాలుగలిట్టి పనులు చేయుటకు తమవద్దగల సాంకేతిక మరియు ఆర్థికైశ్వర్యసమతుల్యతను బట్టి పర్సు దాఖలాలు టెండరు పత్రములలో పంపు చిరునామాలో జతపరచి పంపవలెను.

టెండర్లను కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, 6వ ఫ్లోర్, శాస్త్రిభవన్, 35, పాంటూన్ రోడ్, మద్రాసు—600006 వారిచే తేది 19—8—74 తేది మ. 2—30 గంటల వరకు అందుకొనబడును. అటువంటి వారిచేత అదే దినము సా. 3 గంటలకు వారి ఆఫీసులో ఆ సమయమునందు హాజరైన టెండరర్లు లేక వారి ప్రతినిధుల యెదుట తెరువబడును.

